# పెళ్లిచూపులు

**-ఇలపావులూరి మురళీమోహనరావు**

ఈ దేశంలో ఏ స్త్రీ. మధ్య తరగతి స్త్రీ. గత్యంతరం లేక ఉద్యోగం చేస్తుందే తప్ప మనస్ఫూర్తిగా చెయ్యదు. భర్తకు ప్రేమ పంచి ఇస్తూ, ఇంటిని చక్కదిద్దుకుంటూ, పిల్లలను చూసుకుంటూ, భర్త కష్టించి తెచ్చే గంజినీరయినా పరమాన్నంగా భావిస్తూ, అతని అనురాగ ధారకు పాత్రురాలు కావాలనుకుంటుంది. కానీ ...

''వాసంతి హియర్''

''గుడ్మార్నింగ్ వాసంతిగారూ, నేను వికాస్ను''

''ఓహ్! మీరా? వెరీ గుడ్‌మార్నింగ్''

''మీతో ఒక చిన్న పనుండి డిస్టర్బ్ చేశాను''

''నెవర్‌మైండ్..చెప్పండి''

''వీలైతే..నో..నో..ఎలాగైనా వీలుచేసుకుని సాయంత్రం ఆరుగంటలకు లుంబినీ పార్కుకు రాగలరా?''

''ఎందుకు?''

''రేపెలాగూ మన పెళ్ళిచూపులు జరుగుతున్నాయి. అఫ్‌కోర్స్. అది కేవలం లాంఛనం మాత్రమే అనుకోండి. దానికంటే ముందు మనం మనసువిప్పి మాట్లాడుకోవడం మంచిదనిపిస్తోంది. ఏమంటారు?''

వాసంతి ఆలోచనలో పడి వెంటనే బదులివ్వ లేదు.

''ఏమిటి ఆలోచిస్తున్నారు?''

''ముందుగా మాట్లాడుకునేదేముంటుంది? మా విషయాలన్నీ మీకు తెలుసుకదా?''

''రావడానికి భయపడుతున్నారా?''

''అయ్యా. మీ మగవారి సంగతులు నాకు బాగా తెలుసు. వస్తే ఒక తంటా రాకపోతే ఒక తంటా. వస్తే పెళ్ళికి ముందే పరాయి మగాడు పిలిస్తే పరిగెత్తుకుని వచ్చింది. కారెక్టర్ మంచిది కాదంటారు. రాకపోతే పెళ్ళికి ముందే చెప్పినమాట వినడం లేదు. ఇక పెళ్ళైతే నెత్తినెక్కి కూర్చుంటుందని అభాండాలు వేస్తారు. మగవాడు ఏ రూపంలో ఉన్నా వాడి గుణం మాత్రం ఒకటే. సారీ...''

''ఓహో! మీరు స్త్రీవాదులా?''

''నేను స్త్రీనయినపుడు స్త్రీవాదిని కాక పురుషవాదినెలా అవుతాను?''

''నేను ఏ వాదినీ కాను. కాబోయే దంపతులు కొన్ని విషయాల మీద ముందుగా ఒక అభిప్రాయానికి రావడం మంచిదని నా అభిప్రాయం. తరువాత ఎలాంటి కలతలూ ఉండవు. ప్లీజ్! నేను మీ కోసం వెయిట్ చేస్తుంటాను.''

''అలాగే...''

''థాంక్యూ.''

★★★

లుంబినీ పార్క్ మెయిన్‌గేట్ వద్ద రెండు టిక్కెట్లు తీసుకుని నిలుచున్నాడు వికాస్. ఆరు గంటలు దాటిపోయింది. వికాస్‌లో అసహనం పెరిగిపోతున్నది. కాలుగాలిన పిల్లిలా అటు ఇటు తిరుగుతున్నాడు.

ఆరుంబావుకు ఆటోలో దిగింది వాసంతి.

''హలో వాసంతిగారూ! మీకోసం అరగంట నుంచీ వెయిట్ చేస్తున్నాను.''

''సారీ...నాది పదిహేను నిముషాలు ఆలస్యం. అంతకు ముందరి పదిహేను నిముషాలకూ నా బాధ్యతలేదు.''

''ఫన్నీ...మీరు బలే సరదాగా మాట్లాడతారు.''

''పెళ్ళికి ముందర సరదా అంటారు. పెళ్ళయిన తరువాత మాట్లాడితే 'రెటమతం' అంటారు.''

నవ్వాడు వికాస్.

''లోపలకు వెళ్దాం రండి'' నడుస్తూ అన్నాడు వికాస్.

ఇద్దరూ ఒకచోట కూర్చుని ఐస్‌క్రీమ్ చప్పరిస్తున్నారు. అక్కడక్కడ కొన్ని జంటలు కూర్చుని ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు.

''ఏమైనా చెప్పండి కబుర్లు'' మౌనంగా కూర్చున్న వాసంతితో అన్నాడు వికాస్.

''పిలిచింది మీరు. చెప్పవలసింది మీరే.''

''ఆల్ రైట్..నా గురించి మీకు అన్ని విషయాలూ తెలుసనుకుంటాను. నా ఉద్యోగం, జీతం, మా ఫ్యామిలీ వివరాలు...''

''తెలుసు''

''వ్యక్తిగతంగా నాకు కొన్ని ప్రిన్సిపుల్స్ ఉన్నాయి. ఈ కట్న కానుకలూ లాంఛనాలూ, పెళ్ళిచూపుల ప్రహసనాలూ నాకెందుకో నాన్సెన్స్ అనిపిస్తాయి.''

''అంటే! కట్నకానుకలు పుచ్చుకోవడం మీకెంత మాత్రమూ ఇష్టంలేదని చెప్పాలనుకుంటున్నారా?''

''అవును. కానీ మా నాన్న ఒట్టి డబ్బు మనిషి. కరెన్సీ కాగితాలు కోసం కన్నబిడ్డలను కూడా కాలదన్నగలడు. నేను ఆత్మీయతలకిచ్చే విలువ డబ్బుకు ఇవ్వను.''

''వికాస్ గారూ..మీకు ఉద్యోగం ఉన్నది. మీరు సర్వ స్వతంత్రులు. మీ నాన్నను ఎదిరించి నన్ను పెళ్ళి చేసుకోవచ్చుకదా!''

''చేసుకోవచ్చు. నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీ కోసం ప్రాణాలివ్వడానికైనా సిద్ధం. కానీ ఒక ఆడపిల్లకోసం కన్న తల్లిదండ్రులనే వదులుకున్నాడన్న నిందను జీవితాంతం నేను భరించవలసి ఉంటుంది. అందుకని నా తండ్రి తృప్తికోసమైనా నేను కట్నం తీసుకోక తప్పదు.''

''అయాం సారీ...కట్నాలివ్వడానికి నా మనసు అంగీకరించదు. పెళ్ళి అవసరం ఒక్కరిది కాదు. ఇద్దరిదీనూ. ఆడపిల్లను మాత్రమే బలిపశువును చెయ్యడానికి నేను అంగీకరించను'' ధృడంగా అన్నది వాసంతి.

''కట్నం ఇవ్వందే ఆడదానికి పెళ్ళికాదు'' కోపంగా అన్నాడు వికాస్.

''కట్నం తీసుకునే మగాడిని నేను చేసుకోను. తనకే ఎదురుకట్నం ఇవ్వాలని ఆడవాళ్ళు డిమాండ్ చేస్తే ఏం చేస్తారు?''

''మాగాడెపుడూ మగాడే. వాడికి సవాలక్షమంది ఆడాళ్ళు దొరుకుతారు.''

''ఆడదెపుడూ ఆడదే. వారికి కోటిమంది మగాళ్ళు దొరుకుతారు.''

''అంటే దారినబోయే ఏ వెధవ వెంటైనా పడతావా?''

''దారినబోయే ప్రతి దానివెంటా మీరు పడితే చేతులు ముడుచుకుని కూర్చుంటామా?''

''హు..నేను మగాణ్ణి.''

''హు..నేను ఆడదాన్ని''

రెండు నిముషాలు మౌనం రాజ్యమేలింది.

''అయాం సారీ...మన టాపిక్ గాడితప్పింది'' అన్నాడు వికాస్.

''నెవర్‌మైండ్.''

''మీ సిద్ధాంతానికి, మా నాన్నగారి అభిమతానికి భంగం కలుగకుండా ఓ రాజీమార్గం ప్రతిపాది

స్తాను.''
''ఏమిటది?''
''మన సంబంధాన్ని కలుపుతున్న మధ్యవర్తికి మా నాన్నగారు కనీసం రెండు లక్షలయినా ఇప్పించమని చెబుతున్నాడు. నేను ఎంత వాదించినా వినలేదు. కట్నం తీసుకోవడం నాకు సుతరామూ ఇష్టం లేదు. అందుకని మీ నాన్నగారిని కట్నం అడగము. మీకు వచ్చే నెల జీతం మొత్తం మూడు సంవత్సరాల పాటు మా నాన్నగారి మొహాన కొడదాం. ఆయన తృప్తి పడతాడు. మన ఇద్దరి ఆశయాలూ, సిద్ధాంతాలు నెరవేరుతాయి. ఏమంటారు?''

నవ్వింది వాసంతి.

''పోనీ...ఇంత శ్రమపడే బదులు మంచి కట్నం తెచ్చే మరో అమ్మాయిని చూసుకోవచ్చుకదా! మీ నాన్నగారికి డబ్బు ముడుతుంది. మీ కోరిక తీరుతుంది'' అన్నది.

''మగాడికీ మనసుంటుంది. అందులో ఒక్కరికే చోటుంటుంది. పరాచికాలు వద్దు. ప్లీజ్'

''అలాగే మహాశయా. అసలు విషయమే మాట్లాడుకుందాం. నాకు మరో ప్రిన్సిపుల్ కూడా ఉన్నది.''

''అది కూడా చెప్పండి.''

''అసలు మగాడికి పెళ్ళెందుకు?''

''అదేం ప్రశ్న''

''అడిగినదానికి జవాబు చెప్పండి.''

''వంశం అంతరించి పోకుండా నిలుపుకోడానికి.''

''ఔనా! మగాళ్ళు ఆడవారిని పెళ్ళి చేసుకునేది తమ వంశాన్ని నిలుపుకొని తద్వారా మరణించిన తర్వాత పుట్టగతులుండకుండా వుండడానికే కదా!''

''అవును. డౌటేముంది?''

''మరి అలాంటప్పుడు మీ వంశం నిలపడానికి మరొక తండ్రి ఎందుకు ఖర్చుపెట్టాలి? మీ ఖర్చు మీరే పెట్టుకుని మాకు కూడా మీరే ఖర్చు పెట్టుకోవాలి కదా! మీ వంశోద్ధరణకు ఆడపిల్ల తండ్రి ఎందుకు బలి అవ్వాలి? మీ సుఖం కోసం, మీ వంశం కోసం మీరు పెళ్ళి చేసుకుంటున్నారు తప్ప ఏ ఆడపిల్లా మీ వెంట పడటం లేదు కదా? అందువలన మా ఖర్చు కూడా మీరే భరించడం సగౌరవంగా ఉంటుంది.''

''దీసీజ్ టూమచ్! ఇది సంప్రదాయ విరుద్ధం. దీనికి మా నాన్న అంగీకరించాలంటే మీరు మరో రెండు సంవత్సరాల జీతం త్యాగం చేయవలసి ఉంటుంది'' అరిచాడు దాదాపుగా వికాస్.

''నేనెందుకు చెయ్యాలి? ఆ త్యాగమేదో మీరే చెయ్యవచ్చుగా?''

''నేనా! నేను త్యాగం చేస్తే ఇల్లు గడిచేదెట్లా?''

''నా జీతం ఉన్నదిగా. నేను నడిపిస్తాను.''

వికాస్ కళ్ళు ఎర్రబారాయి.

''అంటే మీ జీతంతో ఇల్లు నడుపుతుంటే నేను మీకు బానిసలా ఉండాలంటారా?''

''అంటే! మీ జీతంతో ఇల్లునడుపుతూ నన్ను మీ బానిసలా చూడాలను కుంటున్నారా?''

ఉబికి వస్తున్న ఆగ్రహాన్ని బలవంతాన అణచుకుంటున్నాడు వికాస్.

''వికాస్ గారూ...ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్. ఈ ఉద్యోగం చూసి నన్ను చేసుకోవాలనుకుంటున్నారా లేక నన్ను చూసి చేసుకోవాలను కుంటున్నారా? నిజం చెప్పండి.''

''మీ అందాన్ని చూసి ప్రేమించాను.''

''థాంక్యూ...వికాస్ గారూ...ఈ దేశంలో ఏ స్త్రీ..మధ్య తరగతి స్త్రీ..గత్యంతరం లేక ఉద్యోగం చేస్తుందే తప్ప మనస్ఫూర్తిగా చెయ్యదు. భర్తకు ప్రేమ పంచి ఇస్తూ, ఇంటిని చక్కదిద్దుకుంటూ, పిల్లలను చూసుకుంటూ, భర్త కష్టించి తెచ్చే గంజినీరయినా పరమాన్నంగా భావిస్తూ, అతని అనురాగ ధారకు పాత్రురాలు కావాలనుకుంటుంది. కానీ వ్యక్తులలో వాంఛలు మితిమీరి, తృప్తి అనేది లేకుండా, మనిషి కోరికలకు దాసుడు కావడంతో గుట్టుగా సంసారం చెయ్యవలసిన స్త్రీ ఉద్యోగం పేరున మరింతగా కష్టపడవలసి వస్తుంది. ఈ జీవితం నాకు సుతరామూ ఇష్టం లేదు. ఉద్యోగి అయిన భర్త దొరికితే నా ఉద్యోగానికి రాజీనామా చెయ్యాలనుకుంటున్నాను'' అన్నది వాసంతి.

నిర్ఘాంత పోయాడు వికాస్.

''నో...మీ ఉద్యోగం చూసే మీ సంబంధం అంగీకరించాడు మా నాన్న. అది లేకపోతే మీ సాహచర్యం కోసం నేను పడే తపన వృధా అవుతుం...!''

''షటప్!'' అరిచింది వాసంతి.

కొన్ని జతల కళ్ళు ఇటువైపు తిరి



# బ్యూటీపార్లర్ నిర్వహణ-జాగ్రత్తలు

ఒకప్పుడు బ్యూటీపార్లర్స్ కొద్దిమందికి మాత్రమే పరిమితమై వుండేవి. ధనికులు, హైసర్కిల్స్‌లో స్త్రీలు మాత్రమే బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లేవాళ్లు. ఈ రోజుల్లో విద్యార్థినులు, గృహిణులు, ఉద్యోగినులు కూడా బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లి తమ అందచందాలకు మెరుగులు దిద్దుకుంటున్నారు.

అంతేకాదు, బ్యూటీపార్లర్స్ ఇదివరలో చాలా పరిమితంగా వుండేవి. ఇప్పుడు వీధివీధికీ బ్యూటీపార్లర్స్ వెలిసాయి. బ్యూటీ పార్లర్స్‌పట్ల మహిళల్లో క్రేజ్, బ్యూటీపార్లర్స్‌కు ఆదరణ కూడా పెరిగాయి.



అయితే బ్యూటీపార్లర్స్ నిర్వహణలో కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే పార్లర్‌కు వచ్చినవారికి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం వుంది.

★ బ్యూటీపార్లర్‌ను పరిశుభ్రమైన, విశాలమైన ఆవరణలో నెలకొల్పాలి.

★ బ్యూటీపార్లర్‌లో ఉపయోగించే పరికరాలను హాస్పిటల్స్‌లో పరికరాలలాగా స్టెరిలైజ్ చేస్తుండాలి.

★ బ్యూటీషియన్స్ చేతులు శుభ్రంగా వుంచుకోవాలి. చేతులకు గ్లౌస్ ఉపయోగిస్తే మంచిది.

★ బ్యూటీపార్లర్‌లో వాడే దువ్వెనలు వేటి నీటితో శుభ్రం చేయాలి. లేదా పార్లర్‌కు వెళ్లేవారు తమ సొంత దువ్వెన వాడుకోవాలని సూచిస్తే మంచిది.

★ వాక్సింగ్ వంటివాటికి ఉపయోగించే పరికరాలను తప్పనిసరిగా స్టెరిలైజ్ చేయాలి.

★ బ్యూటీపార్లర్స్‌ద్వారా ఎలర్జీలు, అంటువ్యాధులు, వైరస్‌లు, తలలో చుండ్రు, పేలులాంటివి ఒకరి నుంచి వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

★ మెనిక్యూర్, పెడిక్యూర్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే దురదలు, దద్దుర్లు, మంట వ్యాపించే ప్రమాదం వుంది.

★ బ్లేడ్స్ వంటివి ప్రతిసారీ కొత్తవి ఉపయోగించాలి.

★ బ్యూటీపార్లర్స్‌లో వాడే కాస్మొటిక్స్ ఖరీదైనవి అయి వుండాలి. చౌకరకం కాస్మొటిక్స్ వాడితే చర్మం పాడైపోతుంది. పార్లర్స్‌కు వెళ్లేవారు కూడా తమ కోసం వాడే కాస్మొటిక్స్ మంచి స్టాండర్డ్ కంపెనీవేనా అనే విషయం గమనించాలి.

★ బ్యూటీపార్లర్‌కు వచ్చే స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నారా, వారికి అంటువ్యాధులు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని పార్లర్ నిర్వాహకులు గమనించాలి. అంటువ్యాధులులాంటివి ఏమైనా వుంటే వారికి ఆ విషయంలో నచ్చచెప్పి పంపించాలి.

★ కొందరు బ్యూటీ విషయాలకే కాక ఆరోగ్య సంబంధమైన సమస్యలకు పరిష్కారంకోసం కూడా బ్యూటీ పార్లర్క్‌కు వెడుతుంటారు. ఇలాంటివారి కోసం వేరే రూమ్, వేరే సిబ్బందిని ఏర్పాటుచేస్తే మంచిది.

★ కొన్ని బ్యూటీపార్లర్స్ చాలా ఖరీదైన పరికరాలతో, ఖరీదైన పద్ధతులతో నిర్వహిస్తారు. మరికొన్ని పార్లర్స్‌లో సరైన నిర్వహణగానీ, నైపుణ్యంగానీ, సరైన పరికరాలు, ఖరీదైన కాస్మొటిక్స్‌గానీ వుండవు. ఇలాంటివాటి విషయంలో నిర్వాహకులు, పార్లర్ కస్టమర్స్ కూడా జాగ్రత్తగా వుండాలి.

★ బ్యూటీపార్లర్స్ నిర్వహణ విషయంలో ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే జుత్తు, గోళ్లు, చర్మం, కళ్లు పాడైపోయే ప్రమాదం వుంది.

**-జంధ్యాల భారతి**

గాయి.

"నీకున్న దుర్బుద్ధిని, నైచ్యాన్ని మీ నాన్నగారికి ఆపాదించి నన్ను వంచన చేద్దామనుకుంటున్నావా? నలభై సంవత్సరాల క్రితమే, సంప్రదాయాలకు ఎదురీది, కోరుకున్న వనితను కానీ కట్నం లేకుండా వివాహం చేసుకున్న దేముడు మీ నాన్నగారు. వృద్ధులై, అనారోగ్యం బారినపడి, తమను ఎల్లవేళలా కనిపెట్టుకుని ఉండే ఉద్యోగం లేని సాధారణమైన అమ్మాయి కావాలని ఆయన సంవత్సరాలుగా తపించిపోతుంటే, ఆడదాని సొమ్ముతో విలాసాలనుభవించాలనే అల్పబుద్ధితో పెళ్ళిని వాయిదాలు వేస్తూ వచ్చావు. మీ నాన్నకివ్వాలనే నెపంతో ఐదేళ్ళు నా జీతాన్ని వచ్చింది వచ్చినట్లు దోచుకోవాలని ఎత్తువేశారు. ఎదుట లేడు కాబట్టి మీ నాన్నగారి పేరుతో చెబితే నేను నమ్ముతాననుకున్నావు. మిస్టర్ వికాస్! ఆడదాన్నని నన్ను తక్కువగా అంచనా వేశారు. ఈ రోజు ఉదయం మీ నాన్నగారు నన్ను ఆఫీసులో కలిసి నీ విషయం నాకు చెప్పారు. పెళ్ళి కాగానే నా ఉద్యోగానికి రాజీనామా ఇవ్వాలని, కావాలంటే తన ఆస్తి అంతా నా పేర వ్రాస్తానన్నారు. కట్నం, లాంఛనాల వంటివి తమకే మాత్రం ఇష్టం లేదని చెప్పారు. ఆయన పొద్దున నన్ను కలవకుండా ఉంటే కసాయివాడి వెంట గొర్రెలా నీ వెంట నడిచేదానిని. ఔనా..?" నవ్వుతూ అన్నది వాసంతి.

వికాస్‌కు ఎక్కిళ్ళు ఆరంభమయ్యాయి. ముఖంలో రంగులు వేగంగా మారుతున్నాయి. ఇన్ని విషయాలు మనసులో దాచుకుని ఏమీ ఎరుగనట్లు తనతో ఇంతసేపూ మాట్లాడుతున్న వాసంతి మనసులోతు అతని అంచనాలకు అందడం లేదు. చేష్టలుడిగి చూస్తున్నాడు. అతనిని అసహ్యంగా చూస్తూ నవ్వింది వాసంతి.

"మిస్టర్ మగపురుషా! మగాడినన్న అహం నీలో ఎంత ఉందో నాకు బాగా అర్థమైంది. నన్ను ప్రేమిస్తున్నావా! నా అందాన్ని ప్రేమిస్తున్నావా! కన్న తల్లిదండ్రులను ప్రేమించలేని నువ్వు పరాయిదాన్ని ప్రేమిస్తావా? నీ స్వార్థానికి నిన్ను కన్న తండ్రిని అడ్డం పెట్టుకున్నావంటే నీవెంత తేనె పూసిన కత్తివో అర్థమైంది. నువ్వు నీచుడివయినా నిన్ను మార్చవచ్చుననుకున్నాను. కానీ నీవు ఆ స్థాయిని దాటిపోయి వయసును మించిన ధనకాంక్షతో రగిలిపోతున్నావు. నీలాంటి నీచాత్ములను నా పాదాలు వత్తడానికి కూడా అంగీకరించను. గెట్‌లాస్ట్" దారి చూపింది వాసంతి.

అందరూ తనవంకే చూస్తుండటంతో అంత లావు మగాడూ గడగడ వణుకుతూ వేగంగా ముందుకి నడిచాడు.



## బాలీవుడ్ మోజు

బిజీ బిజీగా ఎదుగుతున్న 'రాశి' త్వరలో అగ్ర హీరోయిన్‌గా వెలిగిపోవడం ఖాయం అనుకుంటున్నారు. ఎంతోమంది అభిమానులు కుప్పలు తెప్పలుగా ఉత్తరాలు రాస్తున్నారట. అందరి హీరోయిన్స్ లాగే 'రాశి'కి బాలీవుడ్ చిత్రాల్లో నటించడమంటే చాలా ఇష్టమట. ఇటీవల బాలీవుడ్ నిర్మాత తాను తీయబోయే చిత్రంలో హీరోయిన్‌గా నటించమని కోరాడట. తెలుగులో డేట్స్ చూసి చెబుతానన్నదట రాశి. ఇప్పుడు ఆ నిర్మాత ఫోన్ కోసం అర్ధరాత్రి దాకా మేలుకొని ఆశగా ఎదురుచూస్తుందట రాశి.

-శంకర్‌బాబు